# పల్లెలకు 'స్వరాజ్య' కానుక

**బాపూజీ నినాదం సీఎం కేసీఆర్ విధానం**

- గ్రామాలకు జీవం పోసిన సర్కారు
- గత తొమ్మిదేళ్లలో ప్రగతిబాట
- పారిశుధ్య నిర్వహణతో మారిన రూపురేఖలు
- మిషన్ భగీరథతో స్వచ్ఛమైన నీరు
- నిరంతర విద్యుత్‌తోతీరిన కష్టాలు
- మురిసిపోతున్న గ్రామీణ వాసులు


పచ్చదనంతో నిండిన ఆడ గ్రామం


తిర్యాణిలో 30 పడకలకు ఉన్నతీకరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ): దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు..పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది. గ్రామ స్వరాజ్యంతోనే పల్లెలు గతిని సాధిస్తాయనే మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేసి చూపిస్తున్నారు.. పల్లెలకు స్వయం పాలనాధికారం కల్పించేందుకు జిల్లాలోని గిరిజన గూడెలను, తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయడంతో పల్లెలకు పట్టం కట్టారు. గ్రామాలను స్వచ్ఛ పల్లెలుగా తీర్చిదిద్దుతూ గ్రామ గ్రామానికీ రోడ్లు, వంతెనలు నిర్మించారు... ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన, పరిశుభ్రమైన తాగునీటిని అందించేందుకు మిషన్ భగీరథ ద్వారా చర్యలు చేపడుతున్నారు. పల్లెలకు 24 గంటల పాటు విద్యుత్ వసతులు కల్పించారు.

**స్వచ్ఛతవైపు అడుగులు...**

గ్రామాలను సీఎం కేసీఆర్ స్వచ్ఛతవైపు నడిపిస్తున్నారు... జిల్లా లో ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించాలనే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పల్లె ప్రగతితో గ్రామాల్లో రూపురేఖలు మార్చి స్వచ్ఛ పల్లెలుగా మార్చారు. పల్లె ప్రకృతి వనాలతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. మురుగు కాలువలు శుభ్రం చేయడంతోపాటు, గ్రామాల్లో పాడుబడ్డ నిర్మాణాలను తొలగించారు. చెత్తతో సంపదను సృష్టించేందుకు సెగ్రిగేషన్ నిర్మాణాలు చేపట్టారు. శ్మశాన వాటికలను నిర్మించారు. గ్రామాల్లో పారిశుధ్య లోపాన్ని శాశ్వతంగా పరిష్కరించారు. పంచాయతీలకు ట్రాక్టర్లను సమకూర్చి గ్రామాలకు ఆదాయ వనరుగా మార్చారు. ప్రతి నెలా పంచాయతీలకు నిధులను క్రమం తప్పకుండా విడుదల చేస్తూ అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు.

**24 గంటలపాటు విద్యుత్...**

సమైక్య పాలనలో చీకట్లో మగ్గిన పల్లెలు, ఇప్పుడు 24 గంటల పాటు విద్యుత్ వెలుగుల్లో కాంతులీనుతున్నాయి. వ్యవసాయ, గృహావసరాలకు 24 గంటల కరెంట్ అందిస్తున్నారు. జిల్లాలో ఇప్పటికే 6067 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోంది.

**ఇంటింటికీ స్వచ్ఛమైన నీరు..**

మిషన్ భగీరథ పథకంతో జిల్లాలో దాదాపు వెయ్యి గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందుతోంది. జిల్లాలో సుమారు రూ. 1765 కోట్లతో జిల్లాలోని ప్రతి ఇంటికీ తాగునీరు అందుతోంది. ప్రతి రోజు ఇంటింటికీ నల్లాల ద్వారా స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేస్తుండడంతో గ్రామాల్లో చాలావరకు వ్యాధుల ప్రభా వం చాలా వరకు అదుపులోకి వచ్చింది.

**కొత్త పంచాయతీలతో స్వపరిపాలన..**

జిల్లాలోని 15 మండలాల్లో ఉన్న 173 గ్రామ పంచాయతీలను పునర్విభజన చేస్తూ 500కు పైగా జనాభా ఉన్న గ్రామాల నుంచి ప్రభుత్వం కొత్తగా మరో 162 పంచాయతీలను ఏర్పాటు చేసింది. దీంతో తమ గూడేలను, తండాలను పాలించుకునే అవకాశం స్థానిక గిరిజనులకే దక్కింది. దీంతో పాటు పంచాయతీ భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. 99 గ్రామ పంచాయతీలకు గతేడాది డిసెంబర్‌లో భవనాలను మంజూరు చేసింది. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 65, సిర్పూర్ నియోజకవర్గంలో 34 కొత్త గ్రామ పంచాతీ భవనాల నిర్మాణాలకు నిధులను మంజూరు చేసింది. ఒక్కొక్క గ్రామ పంచాయతీకి రూ.20 లక్షల చొప్పున రూ. 19. 80 కోట్లను మంజూరు చేసింది. దీంతో కొత్త పంచాయతీల్లో అన్ని హంగులతో గ్రామ పరిపాలనా సౌలభ్యం కోసం ఉపయోగపడే విధంగా నిర్మాణాలు చేపట్టింది. కొన్ని భవన నిర్మాణాలు పూర్తి కాగా, మిగతావి నిర్మాణ దశలో ఉన్నాయి. పల్లెలు సరికొత్త గా మారి, అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తున్నాయంటే, సీఎం కేసీఆర్ సారథ్యంలోని సర్కారే కారణమనే అభిప్రాయం వినిపిస్తున్నది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

కాగజ్‌నగర్ మున్సిపాలిటీ, అక్టోబర్ 1: కాగజ్‌నగర్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్న వీరమల్ల దేవేందర్ రెడ్డి డాక్టరేట్‌ను అందుకున్నారు. వీరు ప్రొఫెసర్ డా.కోమల్‌లత పర్యవేక్షణలో రెండు ముఖ్య ఔషధ మొక్కలైన "గ్లోరియోస సూపర్బ, సెలాస్ట్రస్ పానిక్యులేటస్" యొక్క పరిణాత్మక విశ్లేషణపై అధ్యయనం చేశారు. ఈ పరిశోధన పూర్తి చేసినందుకు గాను గ్లోకల్ విశ్వ విద్యాలయం శహరాన్‌పూర్ లక్నో వారు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ లక్ష్మీనరసింహం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు మిగతా అధ్యాపక బృందం సభ్యులు దేవేందర్ రెడ్డిని అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-AII

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# అభివృద్ధే ధ్యేయంగా ముందుకు..

**మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు**


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 1: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు తెలిపారు. ఆదివారం సాయంత్రం మంచిర్యాల మున్సిపాలిటీలోని 28వ వార్డు లక్ష్మీనగర్‌లో రూ. 28 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో చేపట్టే రోడ్డు పనులకు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం 10వ వార్డులో రూ. కోటితో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ ఇప్పటికే కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు అన్ని వార్డుల్లో చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా సీఎం కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని, కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పల్లపు తిరుపతి, పోరెడ్డి రాజు, రవీందర్‌రావు, తాజుద్దీన్, గౌసోద్దీన్, నాంపల్లి శ్రీనివాస్, లక్ష్మీనగర్ అసోసియేషన్ సభ్యులు, వికాస్‌నగర్ కాలనీ సభ్యులు ఉన్నారు.

**రక్తదానానికి అందరూ ముందుకు రావాలి**

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 1: అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. ఆదివారం జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జీ ఫర్ బ్లడ్ డొనేషన్ క్యాంప్ కోఆర్డినేటర్ వీ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంచిర్యాల ప్రభుత్వ దవాఖాన లో స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం ప్రాముఖ్యతను, దాని అవసరాల గురించి వివరించారు. రక్తదాతలకు, రక్తదాన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరంలో 120 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ ముఖేష్, ప్రభుత్వ దవాఖాన ఆర్ఎంవో శ్రీమన్నారయణ, మంచిర్యాల ఐఎంఏ అధ్యక్షుడు డా.రమణ లయన్స్ రీజన్ చైర్ పర్సన్ లైన్ డా.కే.సుగుణాకర్ రెడ్డి, జోన్ చైర్మన్ డేగ బాబు, రాంచందర్, రెడ్ క్రాస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సిరిపురం శ్రీనివాస్, వినయ్ కుమార్, ఇరుకుల ఆనంద్, గుండా శ్రీనివాస్, దామోదర్, కొత్త సురేందర్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# త్వరలోనే చెన్నూర్ రెవెన్యూ డివిజన్

కోటపల్లి, అక్టోబర్ 1: చెన్నూర్ రెవెన్యూ డివిజన్‌తో పాటు కోటపల్లి మండలంలోని పారుపల్లి, చెన్నూర్ మండలంలోని ఆస్నాద్ మండలాల ఏర్పాటు ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నం. కాగా ఈ విషయాన్ని రామకృష్ణాపూర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడం కోటపల్లి, చెన్నూర్ రెండు మండలాల ప్రజల్లో ఆనందాన్ని నింపింది. చెన్నూర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో పాటు పారుపల్లి, ఆస్నాద్‌ను మండలాలుగా ఏర్పాటు చేసేందుకు విప్ బాల్క సుమన్ కృషి చేస్తూ ఈ విషయాన్ని గతంలో ప్రభుత్వం దృష్టికి సైతం తీసుకెళ్లారు. తాజాగా మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లడం, ఆయన సానుకూలంగా స్పందించడంతో సంబురాలు నెలకొన్నాయి. కోటపల్లి, చెన్నూర్ మండలాల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విప్ బాల్క సుమన్ విన్నవించారు.

# అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

**సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

కాగజ్‌నగర్, అక్టోబర్ 1: రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్నదని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని ఆయన నివాసంలో ఆదివారం బెజ్జూర్ మండలకేంద్రంలో రూ.5 లక్షలతో మంజూరైన మత్స్యకారుల(బెస్త) సంఘం భవనం ప్రొసీడింగ్ పత్రాన్ని సంఘం నాయకులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం లో బెజ్జూర్ మండల కో ఆప్షన్ సభ్యుడు బషారత్ ఖాన్, మండల ప్రాథమిక సహకార సంఘం మాజీ చైర్మన్ డోకే వెంకన్న, పార్టీ మండలాధ్యక్షుడు సిడాం సకారాం, జావిద్ ఖాన్, జాహిద్ హుస్సేన్, సంఘం నాయకులు పాల్గొన్నారు.


ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, సెప్టెంబర్ 20: కాగజ్‌నగర్ మండలంలోని పలు గ్రామాల్లో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కార్యకర్తలతో బైక్ ర్యాలీతో వెళ్లి అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. వంజిరి గ్రామం నుంచి రైల్వే గేట్ వరకు , ప్రధాన రహదారి నుంచి నందిగూడ గ్రామం వరకు రూ. కోటి చొప్పున బీటీ రోడ్డు నిర్మాణం కోసం కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప భూమి పూజ చేశారు. ఆ తరువాత అందవెల్లి నుంచి ఈజ్‌గాం రోడ్డు, బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు. కాగజ్‌నగర్ మండలం నామానగర్ లో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తనపై నమ్మకంతో మరోసారి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. మండల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## బ్యాంకులో చోరీకి వచ్చి రెండోసారి విఫలం..

నెన్నెల,అక్టోబర్1: నెన్నెలలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రెండో సారి చోరీకి యత్నించిన దొంగ విఫలమయ్యాడు. గతనెల 1న ఇదే బ్యాంకులో చోరీకి యత్నించి విఫలమయ్యాడు. బ్యాంకులో ఏమి లభించక పోవడంతో.. ఇది మంచి బ్యాంకు నన్ను ఎవరు పట్టుకోలేరు అని రాసి వెళ్లాడు. సరిగ్గా నెల రోజుల తర్వాత ఇదే బ్యాంకులో చోరీ చేయడానికి యత్నించాడు. శనివారం రాత్రి కూడా బ్యాంకు కిటికీ గ్రిల్స్ తీసి లోపలికి దూరాడు. వెంటనే సీసీ కెమెరాలకు చెందిన వైర్లను కట్ చేశాడు. స్ట్రాంగ్ రూం ఇనుప గ్రిల్స్ ను తొలగించాడు. ఆ తర్వాత తలుపుల తాళం తీసి లోపలికి వెళ్లే క్రమంలో స్ట్రాంగ్ రూం అలారం మోగింది. దీంతో భయపడి పారిపోయాడు. చుట్టు పక్కల వారు తేరుకొని బ్యాంకు వద్దకు చేరుకొనే లోపే దొంగ అక్కడి నుంచి జారుకున్నాడు. సిమ్ లేని చిన్న మొబైల్ ఫోన్, ఉలి, కటింగ్ ప్లేయర్, తెల్లని తువ్వాల అక్కడే వదిలి వెళ్లాడు. ఉదయాన్నే ఎస్ఐ శ్యాంపటేల్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. పోలీస్ జాగిలాన్ని తీసుకవచ్చి చూడగా అది నేతకాని వాడలోని చర్చి వద్దకు వెళ్లి ఆగి పోయింది. అనంతరం క్లూస్ టీం వచ్చి ఫింగర్‌ప్రింట్ తీసుకున్నారు. బ్యాంకులో రెండోసారి చోరీకి యత్నించడం ఆందోళన కలిగిస్తున్నది.